www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 5 మార్చి 2025

5

తిరుపతి



ఇంటర్ పరీక్షలకు 827 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ రోజు జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 827 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆర్.ఐ. ఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 15 వొకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు జనరల్ 31,900 మంది, ఒకేషనల్ 1,394 మంది మొత్తం 33,294 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్ 732 , ఒకేషనల్ 95 మంది, మొత్తం 827 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్.ఐ.ఓ పేర్కొన్నారు.

మంచి బువ్వ పెడితే..

'పొట్ట కొట్టే కుట్ర'..!

- ఎంఈవో స్థాయి అధికారిపై డీఈఓకు ఫిర్యాదు
- న్యాయం చేయాలంటున్న ఎండీఎం నిర్వాహకులు

ఎండీఎం నిర్వాహకులకు మద్దతుగా ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి : ఒక పాఠశాలతో మొదలైన వారి ప్రస్థానం అనతికాలంలోనే పదహారుకు చేరింది. ' మా పాఠశాలకూ మీరే భోజనం సరఫరా చేయండి ప్లీజ్ ' అంటూ పెద్ద సంఖ్యలో పేరెంట్స్ కమిటీలతో పాటు, ప్రధానోపాధ్యాయుల నుంచి ప్రతిపాదనలు వెల్లువెత్తాయి. కష్టమే అయినా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతోంది మనలాంటి పేదింటి బిడ్డలే కదాని ఒప్పుకున్నారు. ఒప్పుకోవడమే కాదు లాభాపేక్ష లేకుండా, మధ్యాహ్న భోజన నాణ్యతలో రాజీ పడకుండా పౌష్టికాహారాన్ని సరఫరా చేశారు. కలెక్టర్, డీఈవో నుంచి సామాన్యుల దాకా ప్రశంసలందుకున్నారు. వీరిని ఆదర్శంగా తీసుకున్న శ్రీకాళహస్తిలోని పలు ఎండీఎం ఏజెన్సీలు భోజన నాణ్యతను పెంచక తప్పలేదు. ఇదీ ఏఎం పుత్తూరు వేదికగా ఎండీఎం నడుపుతున్న డ్వాక్రా మహిళల స్ఫూర్తిదాయక గాథ. అయితే వీరినుంచీ మామూళ్లు ఆశించిన శ్రీకాళహస్తి విద్యాశాఖలోని ఓ ఎంఈవో స్థాయి అధికారికి ఆశాభంగం కలగడంతో డ్వాక్రా మహిళలపై పగబట్టాడు. తన సమీప బంధువుకు ఎండీఎం ఏజెన్సీని అప్పగించేందుకు కొందరు అధికారపార్టీ నేతలతో చేతులు కలిపాడు. దీంతో తమ పొట్ట కొట్టద్దనీ, మరీ ముఖ్యంగా కమీషన్లకు కక్కుర్తిపడి పేద విద్యార్థులకందాల్సిన పౌష్టికాహారాన్ని దూరం చేయద్దని జిల్లా విద్యాశాఖాధికారికి డ్వాక్రా మహిళలు ఫిర్యాదు చేశారు.

వివరాల్లోకి వెళితే..

శ్రీకాళహస్తి పట్టణంలోని ఏఎం పుత్తూరు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల వేదికగా ఇద్దరు డ్వాక్రా మహిళలు 2015లో మధ్యాహ్న భోజన నిర్వహణా బాధ్యతలను తీసుకున్నారు. వారు విద్యార్థులకు అందజేస్తున్న భోజన నాణ్యత గూర్చి పట్టణమంతా చర్చ నడవడంతో పలు ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో ఎండీఎం నిర్వహణకు వీరికి ప్రతిపాదనలు వచ్చాయి. 16 పాఠశాలల్లో సుమారు 2 వేల మంది విద్యార్థులకు 20 మంది డ్వాక్రా మహిళలు ఏఎం పుత్తూరు వేదికగా మధ్యాహ్న భోజనం వండి పంపేవారు. భోజన నాణ్యతలో డ్వాక్రా మహిళలు ఎలాంటి రాజీ పడకపోవడంతో వీరంతా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నారు. జిల్లా కలెక్టర్ సైతం వీరి నిబద్ధతను మెచ్చి ఉత్తమ ఎండీఎంగా ప్రశంసా పత్రం అందజేశారు. దాదాపు పదేళ్లుగా ఎండీఎం పథకంలో తమ స్వలాభాన్ని పక్కన పెట్టి, కేవలం ఉపాధిని మాత్రమే ఆశిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమంటే మాటలు కాదు. అలాంటి మాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ శ్రీకాళహస్తి విద్యాశాఖలో పనిచేస్తున్న ఓ ఎంఈవో స్థాయి అధికారి తమ ఏజెన్సీని లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడని డ్వాక్రా మహిళలు మండిపడుతున్నారు. ఇప్పటికే తమ వద్ద నుంచి మూడు పాఠశాలలు లాగేసుకున్నారని, మిగిలిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా బెదిరించి గుంజుకునేందుకు కుట్ర చేస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో పాఠశాల నుంచి రూ.10 వేలు మామూలు ఇవ్వాలనీ, కోడిగుడ్లు, బియ్యం, రాగి పిండి నెలనెలా పంపాలని బెదిరిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఎండీఎంపై ఆధారపడి మా ఇరవైమందితో కలిపి మరో ఇరవై మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని, ఆ అవినీతి అధికారి వల్ల నలభై మంది డ్వాక్రా మహిళలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆయనపై తగు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఎండీఎం నిర్వాహకుల పొట్ట కొట్టొద్దు : సిఐటియు

మధ్యాహ్న భోజనం పథకాన్ని నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళల పొట్ట కొట్టొద్దని సిఐటియు నాయకులు సూచించారు. బాధిత డ్వాక్రా మహిళలతో కలిసి స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య మాట్లాడుతూ 2015లో అప్పటి మంత్రిగా ఉన్న బొజ్జల గోపలకృష్ణారెడ్డి వీరిని సిఫార్సు చేసినట్లు గుర్తు చేశారు. అయితే గత పదేళ్లుగా ఎలాంటి రాజీలేకుండా ఎండీఎం నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళల పొట్ట కొట్టేందుకు శ్రీకాళహస్తి విద్యాశాఖలో పని చేస్తున్న ఎంఈవో స్థాయి అధికారి కుట్ర చేస్తున్నాడంటూ ఆరోపించారు. మామూళ్ల కోసమే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి ఆయనపై విచారణ జరపాలని కోరారు. డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం మణి, చుట్టు గురవయ్య, వెలివేంద్రం, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

తిరుమల శ్రీవారి పుష్కరిణివద్ద అధికారులతో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: తిరుమలలో ఈనెల 9 నుండి 13వ తేదీ వరకు జరగనున్న తెప్పోత్సవానికి సంబంధించి జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు తిరుమల పోలీస్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ ఇంజనీర్ విభాగం అధికారులతో కూడా మాట్లాడి తెప్పోత్సవానికి సంబంధించి సమన్వయంతో విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అనంతరం తెప్పోత్సవం జరగబోవు ప్రదేశాలను పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రోప్ పార్టీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తెప్పోత్సవానికి గతంలో ఎంత మంది వచ్చారు ఇప్పుడు ఎంతమంది వస్తారు అనే దానిపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఉత్సవం జరిగేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రద్దీలో దొంగతానాల నివారణకు పాత నేరస్తులపై నిఘా పెట్టాలన్నారు. తెప్పోత్సవానికి వస్తున్న భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, వారి వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. తిరుమలలో మిస్సింగ్ పర్సన్స్ గురించి, అనధికారంగా నివాసం ఉంటున్న వారి గురించి, స్టాండింగ్ ప్రొసీడింగ్స్ తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధాప్యంలో ఉన్నటువంటి వ్యక్తుల డేటా తీసుకుని, మిస్సింగ్ కేసులు ఉంటే పరిశీలించాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, క్రౌడ్ కంట్రోల్‌పై తీసుకోవలసిన జాగ్రత్తలును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, వన్ టౌన్ సీఐ విజయ్ కుమార్, ఎస్.ఐ చలపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రాష్ట్ర రాజధానుల్లో

శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించండి

➤ ముఖ్యమంత్రలకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు లేఖ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: దేశంలోని అన్ని రాష్ట్ర రాజధానుల్లో తిరుమల శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ లేఖలు రాసినట్లు ఆయన మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదని, సమాజ అభివృద్ధికి దోహదపడతాయని, 'దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని, ఆధ్యాత్మిక వైపు అందరూ అడుగులు వేస్తున్నారనని ఆయన ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కోట్ల మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారని, వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని ఆయన లేఖలో పేర్కొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రిలో క్లిష్టమైన డెలివరీ విజయవంతం

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో క్లిష్టమైన డెలివరీని విజయవంతంగా నిర్వహించినట్టు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్.సృజన తెలిపారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 44 సంవత్సరాలు వయసుగల మహిళ రక్తం గడ్డలు కట్టడం, బి.పి ఎక్కువగా ఉండడం లాంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ మా దగ్గరకి రావడం జరిగిందని తెలిపారు. ఆమెకు గర్భ సంచి వదులుగా ఉండటం వల్ల కొన్ని కుట్లు వేసి బిగుతుగా చేయవలసి వచ్చిందన్నారు. గతంలో పలుమార్లు గర్భము నిలవకుండా పోయినట్లు గుర్తించామన్నారు. ఆమెకు దాదాపుగా 10 సంవత్సరాల నుండి సంతానం కలగలేదన్నారు. ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఈ క్లిష్టమైన డెలివరీ కేసును విజయవంతంగా పూర్తి చేశామన్నారు. నియోనాటాలజిస్ట్ డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లి, బిడ్డలకు అవసరమైన చికిత్స అందించామని, ఇపుడు క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ వి.సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉండడంతో మంచి ఫలితాలు సాధ్యమన్నారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో పటిష్టమైన తల్లి-బిడ్డ విభాగం ఉందని తెలిపారు. అందరికీ రూ.4999 ప్యాకేజీతో ప్రెగ్నన్సీ నుండి డెలివరీ వరకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. రూ.44000 ప్యాకేజీతో డెలివరీకి కూడా అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ఎస్.వి ప్రసాద్, డైరెక్టర్, డాక్టర్ అనంత్ పోజాల, పీడియాట్రిషన్ డాక్టర్ పి. ప్రతిమ, చీఫ్ మెడికల్ సర్వీసెస్, వైద్యులు పాల్గొన్నారు.

నా వ్యక్తిగత విషయాన్ని రాజకీయం చేయొద్దు : లక్ష్మీరెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న లక్ష్మీరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం):జనసేన పార్టీ నేత కిరణ్ రాయల్‌కు నాకు ఉన్న ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత విషయాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయవద్దని లక్ష్మీ రెడ్డి (గతంలో కిరణ్ రాయల్ బాధితురాలు) విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కిరణ్ రాయల్ తన వద్ద నుండి తీసుకున్న నగదును తిరిగి సెటిల్మెంట్ చేసుకుంటున్నానని, ఈ క్రమంలో కొంతమంది యూట్యూబ్ చానల్స్ కు సంబంధించిన వారు తన వ్యక్తిగత విషయాలను ఫోకస్ చేస్తూ అతి దారుణంగా మహిళలని చూడకుండా ప్రాచుర్యం చేయడం బాధ వేసిందన్నారు. ఇక ఈ సమస్యను ఇంతటితో విడిచిపెట్ట డానికి నిర్ణయం తీసుకున్నానన్నారు. మొదట్లో కిరణ్ రాయల్ వద్ద నుండి డబ్బులు తీసిస్తామని ఏడాది క్రితం జనసేన పార్టీకి చెందిన ఓ జిల్లా అధ్యక్షుడు తనకు హామీ ఇచ్చి, కిరణ్ రాయల్‌కు సంబంధించిన సమాచా రాన్ని తన వద్ద నుంచి తీసుకోవడం జరిగింద న్నారు. తను గతంలో ఆత్మహత్య ప్రయ త్నంచేసి, ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న సమయంలో కిరణ్ రాయల్‌కు సంబంధించి వచ్చిన వీడి యోలు తాను విడుదల చేయలేదన్నారు. కిరణ్ రాయల్‌తో ఉన్న వ్యక్తిగత లావాదేవీల అంశాలను తన పిల్లలు దగ్గరుండి చూసుకుంటానని చెప్పారని, అందుకనే ఈ విషయాలను ఇంతటితో విడిచిపెడుతున్నానని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ నేతలు తన వెనుక లేరని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో గతంలో ఆమె కిరణ్ రాయల్‌పై చేసిన ఆరోపణలను విలేకరులు ప్రశ్నించడంతో కోపోద్రిక్తురాలై మాటలు దాటవేసే సమాధానాలు చెప్పడం గమనార్హం.

అలిపిరి నడక మార్గంలో చిరుత

- సిసి కెమెరాలో రికార్డయిన దృశ్యాలు
- పిల్లిని వేటాడి తీసుకెళ్లిన చిరుత
- రాత్రి 10 గంటల తరువాత నడక మార్గం బంద్

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: తిరుమల అలిపిరి మెట్ల మార్గంలో ఆరేళ్ల బాలికను చిరుతపులి చంపేసిన ఘటన తర్వాత కాలినడకన కొండపైకి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తరచుగా అలిపిరి నడక మార్గంలో చిరుత పులులు దర్శనమిస్తుండడంతో భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా, మరోసారి మెట్ల మార్గంలో చిరుత కలకలం రేగింది. అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో గాలి గోపురం వద్ద చిరుతపులి కనిపించింది. అది ఓ పిల్లిని వేటాడి అడవిలోకి తీసుకెళ్లింది. సీసీ కెమెరాల్లో రికార్డయింది. గత రాత్రి తిరుపతిలోని జూ పార్క్ రోడ్డులోనూ చిరుతపులి కనిపించినట్టు తెలిసింది. కాగా, టీటీడీ రాత్రి 10 గంటల తర్వాత నడక మార్గాల్లో భక్తులను అనుమతించడంలేదు. అటు, 12 ఏళ్ల లోపు చిన్నారులను మధ్యాహ్నం 2 గంటల లోపే నడక మార్గంలో తీసుకెళ్లేందుకు అనుమతిస్తున్నారు.

బీమా రంగాన్ని కాపాడండి

నిరసన తెలుపనున్న ఎల్ఐసి ఏజెంట్లు

ఎంపీ గురుమూర్తి సంఘీభావం

ఎంపీ మద్దెల గురుమూర్తిని కలిసిన ఎల్ఐసి ఏజెంట్లు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఎల్ఐసి, ఐఆర్‌డిఏఐ తీసుకువచ్చిన మార్పులు పాలసీదారులు, బీమా పరిశ్రమ, దేశవ్యాప్తంగా 30 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, భారత జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఢిల్లీ రామలీలా మైదాన్‌లో శాంతియుత ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమాఖ్యకు చెందిన ప్రతినిధులు మంగళవారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. శాంతియుత ప్రదర్శనకు మద్దతు తెలపాలని కోరారు. ఆయన మాట్లాడుతూ, గతంలో కూడా ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను వైసీపీ తరపున పార్లమెంటులో ప్రస్తావించిన విషయం వారికి గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించనున్న శాంతియుత ప్రదర్శనకు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, సమస్యల పరిష్కారానికి పార్లమెంటులో ప్రశ్నిస్తానని హామీ ఇచ్చారు.

అటవీ అధికారుల దౌర్జన్యంపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: డక్కిలి మండలం, మోపూరులో గిరిజనులకు భూములు దక్కాలని కోరుతూ గిరిజన సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఫారెస్ట్ అధికారుల చేసిన లాఠీ చార్జీలో మరణించిన సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని పరామర్శించేందుకు మోపూరు రోడ్డు నుండి ఆల్టూరు పాడు రోడ్డు మీదగా వెళుతుండగా, గిరిజనులను పోలీసు, ఫారెస్ట్, రెవిన్యూ అధికారులు ర్యాలీని అడ్డుకున్నారు. గిరిజనులకు వారితో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న సిపిఎం వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ నిరసన తెలియజేసే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. న్యాయంకోసం నిరసన తెలియజేస్తుంటే అడ్డుకోవడం అప్రజాస్వామ్యమన్నారు. మోపూరు గ్రామ పరిధి సర్వే నెంబర్ 1, ప్రభుత్వ భూమిలో గిరిజనులకు ఒక్కొక్కరికి రెండు ఎకరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ పెత్తందారులు వందలాది ఎకరాలు ఆక్రమణ చేస్తుంటే, వారిజోలికి మాత్రం ఫారెస్ట్ వారు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గిరిజనులపై దాడులకు పాల్పడడం మానుకోవాలని హెచ్చరించారు. గిరిజనుడిని కొట్టి చంపిన ప్రతాపరెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీసు వారిదేనన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫర్ లేకుండా గత 15 సంవత్సరముల నుండి ఇక్కడే విధులు నిర్వహిస్తున్న ప్రతాపరెడ్డిని వెంటనే బదిలీ చేయాలన్నారు. గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని తెలిపారు. ఓట్ల కోసమే గిరిజనులా.. పేదలకు భూములు ఇప్పించేందుకు రాజకీయనాయకులు ముందుకు రారా అని ప్రశ్నించారు. అనంతరం యానాదుల సమక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంచలయ్య మాట్లాడుతూ న్యాయపోరాటం చేస్తున్న గిరిజనులకు అందరూ అండగా నిలవాలన్నారు. గిరిజనులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. రైతు కూలీ సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యులు వివి రమణయ్య మాట్లాడుతూ గిరిజనులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ సంఘం నాయకులు ఉదయభాస్కర్ మాట్లాడుతూ గిరిజనులపై దాడులు చేస్తున్న ఫారెస్ట్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, టిడిపి ఎస్టీ సెల్ నాయకులు చలపతి, గిరిజనులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధిద్దాం

- తిరుపతిని పరిశుభ్రంగా ఉంచుదాం
- పారిశుధ్యానికి ప్రజలు సహకరించాలి
- ఆధ్యాత్మికత ప్రతిబింబించేలా చర్యలు
- నగరంలో వివిధ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ మౌర్య

పరిశుభ్రతోనే స్వచ్ఛతిరుపతికి ప్రత్యేక గుర్తింపు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ :స్వచ్ఛ సర్వేక్షన్‌లో తిరుపతి ఉన్నత స్థానం, ప్రత్యేక గుర్తింపు సాధించేందుకు నగర ప్రజలతో పాటు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది కలసి కట్టుగా కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలో పచ్చదనం - పారిశుద్ధ్యం, స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు చేయాల్సిన ప్రణాళికలపై తిరుపతి మహతి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, సచివాలయ కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం - పరిశుభ్రత పెంచడంలో మీరు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాలను వదిలి పెట్టి పనులు చేస్తున్నారన్నారు. నగర శుభ్రతకు, పచ్చదనానికి పెద్ద పీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, ఏసిపిలు, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ వాహనాలు తొలగించండి

నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక్రిష్ణ, ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి ఆయా ప్రాంతాలను కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అక్కడక్కడ మురుగునీటి కాలువలు లీక్ అవుతున్నాయని వాటిని మరమ్మత్తులు చేయిస్తున్నమని తెలిపారు. ఇండ్ల వద్ద కాలువల్లో చెత్త వేయడం వలన ఈ పరిస్థితి వస్తోందని, ప్రజలు చెత్తను మీ ఇండ్లకు వచ్చే మా సిబ్బందికి అందించి సహకరించాలన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచాలని, కింద పేరుకు పోయిన మట్టిని కూడా జెసిబిలతో తొలగించి శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

నగరంలో ఇబ్బందికరంగా ఉన్న కేబుల్స్ వారంలోపు సరిచేయాలి

తిరుపతి నగరంలో అడ్డదిడ్డంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న కేబుల్స్‌ను వారంలోపు సరిచేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కేబుల్ ఆపరేటర్లను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం స్థానిక కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్, యాడ్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆమె కాట్లాడుతూ కేబుల్స్‌తో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వైర్లను రోడ్డుకి ఇరువైపులా స్థంబాలకు పద్నాలుగు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గతంలో ఆదేశించినా ఆచరణ లేదన్నారు. ఈ సారి ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నగరంలో ఏర్పాటు చేసిన హోర్డింగుల అద్దె చెల్లించకుంటే తొలగిస్తామన్నారు. అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. మహపాత్ర, ఏసిపి లు బాలాజి, మూర్తి, నగరంలోని లోకల్ కేబుల్ ఆపరేటర్స్, తదితరులు ఉన్నారు.

సమతుల ఆహారం తీసుకోవాలి

ఆశా సిబ్బంది సమీక్ష సమావేశంలో వైద్యాధికారులు

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: యుక్త వయసు బాలికలకు సమతుల ఆహారం అందించాలని వైద్య కారులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుచ్చి నాయుడు కండ్రిగ పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ విద్యాసాగర్ అధ్యక్షతన ఆరోగ్య అధికారి డివిఎస్ వెంకటేశ్వర్లు ఆశా సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ యుక్త వయసు బాలికలు సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతే మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. రక్తహీనతను అధిగమించి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించు చేసుకొని మాతా శిశు మరణాలు లేకుండా చూడాలన్నారు. ఆడపిల్లలను, యుక్త వయసు బాలికలను, వారి తల్లిదండ్రులను సమావేశపరిచి ఆడ పిల్లల సంరక్షణను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: స్విమ్స్ ఆధ్వర్యంలో గూడూరు డివిజన్ లోని చింతవరం పిహెచ్‌సి పరిధిలోని తొనుకుమాల, చేడిమాల గ్రామాల్లో మంగళవారం ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా నిర్వహిస్తున్నారు. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము కేన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార కేన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో వచ్చి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకున్నారు.

సబ్ రోడ్డుకు వాలులు ఏర్పాటు చేయండి

పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి: తిరుపతి డెస్క్: రేణిగుంట పట్టణంలోని జీఎం స్ట్రీట్ మెయిన్ రోడ్ నుంచి డాక్టర్ బ్రహ్మానందం హాస్పిటల్, తపస్య పాఠశాలకు వెళ్లే సబ్ రోడ్డు స్లోప్ (వాలులు) ఏర్పాటు చేయాలని ఆషా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు పంచాయతీ సెక్రటరీ మణిని కోరారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీకి వినతిపత్రం అందించారు. జూలియన్ రాజు మాట్లాడుతూ జీఎం స్ట్రీట్ మెయిన్ రోడ్డు హాస్పిటల్, పాఠశాలకు వెళ్లే సబ్ రోడ్డు కంటే ఎత్తు ఎక్కువగా ఉందని వాలులు ఏర్పాటు చేయాలని కోరారు. స్కూలుకు వెళ్లే చిన్నపిల్లలు అక్కడ నిత్యం కింద పడుతున్నారని తెలిపారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

జీవ వైవిధ్యంపై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

జీవ వైవిధ్యంపై అవగాహన

ప్రజాశక్తి - గూడూరు టౌన్: స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో జీవవైవిధ్యంపై మంగళవారం అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా డికెడబ్ల్యూ కాలేజీ, నెల్లూరు జువాలజీ అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్ లలిత కుమారి జీవ వైవిధ్యం- పరిరక్షణ పై విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ వికృత చర్యల వల్ల వన్య ప్రాణు లకు హాని కలుగుతోందని వాటిని సంరక్షించుకోవాలని బాధ్యత వుందని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె శివప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన జీవవైవిధ్యం ప్రకృతి సమ తౌల్యానికి దోహద పడుతుందని, వన్యప్రాణుల పరిరక్షణ, కనుమరుగైపోతున్న వివిధ జీవజాతులను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై వుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి పీర కుమార్, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, కిరణ్మయి, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ మైమూన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి నారాయణరాజు, లక్ష్మి హిమబిందు, రవి రాజు, శైలజ, సుందరమ్మ ఇతర అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటియుసి నాయకులు కోరారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు పోలీసుల రక్షణ

స్పందించిన సిఐకి కృతజ్ఞతలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఆటో కార్మికులపై దౌర్జన్యాలను నిరోధిస్తామని వారికి రక్షణ కల్పిస్తామని పోలీసులు పేర్కొన్నారు. దీంతో ఆటో కార్మికులు, సిఐటియు నాయకులు సంబంధిత సిఐకి మంగళవారం కృతజ్ఞతలు తెలుపుకున్నారు. జయశ్యామ్‌రోడ్డులో ఆర్టీసీ బస్టాండును ఆనుకుని ఉన్న ఆటో స్టాండ్‌లో 35 ఏళ్లుగా 45 మంది ఆటో డ్రైవర్లు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారిపై గత కొద్ది రోజులుగా కొంతమంది దౌర్జన్యం చేస్తూ ఆటో డ్రైవర్లను భయభ్రాంతులకు గురి చేయడంతో ఆటో కార్మికులు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆశ్రయించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. గ్రీవెన్స్‌సెల్‌లో ఎస్‌పి, డిఎస్‌పి, పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణ సోమవారం రాత్రి ఆటో డ్రైవర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రేపటి నుంచి మీరు యథావిధిగా మీ స్టాండ్‌లో ఆటోలు నడుపుకోండి..'అని సూచించారు. తిరుపతికి చాలా మంది యాత్రికులు వచ్చి వెళుతుంటారని వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించి తిరుపతి పవిత్రతను కాపాడాలని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆటో స్టాండ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం సిఐ రామకృష్ణ తమ సిబ్బందితో ఆటో స్టాండును పరిశీలించి యథావిధిగా యూనియన్ వారు కొనసాగవచ్చని కార్మికులకు పోలీసు రక్షణ వుంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ఆటో కార్మికులు, సిఐటియు నేతలు ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ పోలీసులు ఆటో కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి సుబ్రహ్మణ్యం, కె వేణుగోపాల్, పి బుజ్జి, వాసు, ఆటో యూనియన్ నాయకులు మురళి, జయరాజ్, శంకర్, వరాలు, వెంకటాచలపతి, వెంకటరమణ, కేఆర్ హరి, భూపాల్ పాల్గొన్నారు.

సిఐ రామకృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతున్న సిఐటియు నాయకులు

లైన్ మ్యాన్ ఆత్మహత్య

ప్రజాశక్తి - ఓజిలి : విద్యుత్ శాఖ లైన్ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న చిల్లకూరు మురళీకృష్ణ (58) సీలింగ్‌కు ఉరేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కురుగొండ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. నాయుడుపేటలో నివాసం ఉంటున్న చిల్లకూరు మురళీకృష్ణ ఓజిలి మండలంలోని విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే విధులకు హాజరైన మురళీకృష్ణ ఆత్మహత్యకు పాల్పడడం తోటి ఉద్యోగులకు ఆశ్చర్యానికి గురి చేసింది. స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: సిఐటియు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గూడూరులోని సిఐటియు కార్యాలయం లో సిఐటియు నాయకులు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సిఐటియు అధ్యక్షు లు జి బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసింది సిఐటియు అని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తా మన్నారు. సిఐటియు బలోపేతానికి కృషి కార్మికులకు సూచించారు. సిఐటియు సభ్యత్వాలపై దృష్టి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం

సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శ్రీని వాసులు, జోగి శివ కుమార్, సిఐటియు నాయకులు సురేష్, బివి రమణయ్య, మునిరాజ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో చంద్రగిరి అభివృద్ధి కుంటు: టిడిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): గత వైసిపి పాలనలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని , తనపై మోపిన అభియోగాలను నిరూపించు అంటూ ఎమ్మెల్యే సతీమణి, టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి సవాల్ విసిరారు. మంగళ వారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 'దమ్ముంటే నాపై మోపిన అభియోగాలను నిరూపించు..' అంటూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సవాల్ విసిరారు చంద్రగిరి పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య నుండి 50 లక్షల రూపాయలు లంచం తీసుకున్నారంటూ సాక్షి ప్రతికలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాయించారని ఆయనపై మంగళవారం టిడిపి మహిళా నేత, పులి వర్తి సుధా రెడ్డి నిప్పులు చెరిగారు. చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి, అక్రమాలు పదేళ్లపాటు చూసి నియోజకవర్గ ప్రజలు ఘోరంగా ఓడించారన్నారు. పదవి పోవడంతో మతిభ్రమించి తనపై అసత్య అభియోగాలు మోపుతున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ పాలనలో 95 శాతం మంది అధికారులు ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేస్తున్నారని తెలిపారు. టిడిపి క్యాడర్‌తో చంద్రగిరి టవర్ క్లాక్ చేరుకొని చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఆమె ఫోన్ చేశారు. చెవిరెడ్డి స్పందించక పోవటంతో ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి హయాంలో 400 ఎకరాలు కబ్జా చేసిన విషయం సాక్షా ధారాలతో సహా నిరూపిస్తానన్నారు. నీలో మార్పు రాకుండా దుష్ప్రచారం చేస్తే తుమ్మలగుంటలో నీ ఇంటి వద్దకే వస్తామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బరామిరెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ పీజీ సెట్‌ను రద్దు చేయండి

నిరసనతెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఏపీపీజీ సెట్ పరీక్షను రద్దు చేయాలంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వానికి సూచించారు. పీజీ సెట్ ను రద్దు చేయాలంటూ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. పీజీ సెట్ వల్ల ఆయా యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి తగ్గిపోయి అడ్మిషన్లు పడిపోయే ప్రమాదం ఉందని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చుట్టు గురవయ్య ఆందోళన వ్యక్తం చేశారు. పీజీ సెట్ నిర్వహణను ఆయా యూనివర్సిటీలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫలితంగా అడ్మిషన్లు పెరగడమే కాకుండా పేదలు సైతం ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, ప్రవల్లిక, కావ్య, ప్రియాంక, యామిని పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ఏపీ పీజీ సెట్ ను రద్దు చేయాలని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ సైన్స్ బ్లాక్ ఎదుట ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో తరగతి గదులను బహిష్కరించి వందలాదిమంది విద్యార్థులతో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, ఏ ఐఎస్ఎ, పీడీఎస్ఓ, పీడీఎస్యు, జిఎన్ఎస్, బీసీఎస్యు, ఎన్ఎల్ఎస్ఏ, జిజేఎస్ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న ఉమ్మడి ఏపీపీజీసెట్ ను రద్దు చేయాలని ఎన్నికల ముందు పీజీ సెట్ నిర్వహణపై ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి , చలపతి, రవి, అక్బర్ , మల్లికార్జున, ప్రవీణ్, ఉదయ్, అశోక్, చిన్న , ఆశ, చంద్ర శేఖర్ నాయిక్, తిరుమలేష్, యోగేశ్వర, మహేంద్ర నాయక్, వినోద్, వేణు, ఓమ్ రాజ్ , చంద్ర నాయక్ , శివ, యోగేస్వర్, సుందరరాజు, రవితేజ, శ్రీకర్ , ప్రకాష్, నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌వి యూనివర్సిటీలో

హక్కులు, చట్టాలు కాగితాలకే పరిమితం

జిల్లా శ్రామిక మహిళా కార్యదర్శి లక్ష్మి

మాట్లాడుతున్న జిల్లా శ్రామిక మహిళా కార్యదర్శి లక్ష్మి

ప్రజాశక్తి-నాయుడుపేట: మహిళల హక్కులు, చట్టా లు కాగితాలకే పరిమిత మయ్యాయని జిల్లా శ్రామి క మహిళా కార్యదర్శి లక్ష్మి పేర్కొన్నారు. నాయుడుపేటలోని తుమ్మూరు, ఎల్ఏ సాగరం, యుపి హెచ్‌సిలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ఆ సంఘం నాయకురాలు సుజాత అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా శ్రామిక మహిళ కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ మహిళా కార్మికులుగా ఎంతో మంది మహిళలు కష్టం చేస్తున్నారని వారికి హక్కులు, చట్టాలు, స్వేచ్ఛ అన్ని కాకితాలకే పరిమితం అయ్యా యని పేర్కొన్నారు. నేడు మహిళ కష్టం ఎంతో వుందని, అంతా వంటింట్లో అన్ని పనులు చేసుకుని వండుకొని బతుకుతెరువు కోసం ఉద్యోగానికి, కూలి పనులకు పోతేనే పూట గడవడం కష్టతరంగా వుందన్నారు. మహిళా కార్మికులకు పూర్తి స్వేచ్ఛ పూర్తి స్వతంత్రం లేవని, మహిళలపై దాడులు ఎక్కువ వుతున్నాయన్నారు. మహిళా కార్మికులు, ఆశా వర్కర్లకు ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం 8వ తేదీన వారి కష్టాన్ని గుర్తించి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసిన రోజు వారికి పూర్తి స్వతంత్రం వస్తుం దన్నారు. డాక్టర్ షఫీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఆశా వర్కర్లపై మంచి అభిప్రాయం ఉందని, అందరి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, సిఐటియు నాయకులు శివకవి ముకుందా, రోజా, అప్పనా, భాగ్యమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని పాలిచెర్ల గ్రామ సచివాలయాన్ని జెఎస్‌డబ్ల్యూఎస్ తిరుపతి డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నారాయణ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పి4 సర్వే పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డిఎల్‌డిఓ ఏ వాణి , గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు, పంచాయతీ సెక్రటరీ పెద్దమస్తానయ్య పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు: ఎంపిడివో

తాగునీటి కుళాయిలను పరిశీలిస్తున్న ఎంపిడివో

ప్రజాశక్తి -కోట : మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో నీటి ఎద్దడి లేకుండా ఎప్పటి కప్పుడు ముందస్తు చర్యలు తీసు కుంటామని ఎంపీడీవో గోపి పేర్కొన్నారు. మంగళవారం కోట మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం పంచాయతీలో ఎంపిడిఓ గోపి, పంచాయతీ కార్యదర్శి ఎన్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ తాగునీటి కుళాయిలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సమస్య గ్రామంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయంగా నీటి సరఫరాకు ఇబ్బందికరంగా ఉండే చోట్ల ట్యాంకర్లను వినియోగించుకునేందుకు ముందస్తు ఏర్పాటు చేస్తామన్నారు. పంచాయతీలో ఎలాంటి సమస్యలూ రాకుండా అప్రమత్తంగా ఉండాలని కార్యదర్శులను ఆదేశించారు. చెత్త సేకరణ, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిరోజు నీరు నిల్వ ఉండే చోట క్లోరినేషన్ చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు.

సైన్స్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: జిల్లాస్థాయి జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాలు కొనసాగింపు కార్యక్రమం , ఎస్ వి యు క్యాంపస్ స్కూల్లో డిఇఓ లో కె వి ఎన్ , కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ అట్మాస్పిరిక్ రీసెర్చ్ లేబరేటరీ, గాధంకి, పాకల మండలం, డైరెక్టర్, సీనియర్ శాస్త్రవేత్త (ఎన్ఆర్ఎల్)ఏకేపాత్రో విచ్చేసి విద్యార్థులకు ఉపన్యాసమించ్చారు. విశిష్ట అతిథిగా డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డీ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు షకీనమ్మ , సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీ

విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ చలపతి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: గృహ వినియోగదారులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ వుంటుందని, ఒక కిలో వాట్‌కు డెవలప్‌మెంటు ఛార్జీలు గతంలో రూ. 2 వేలు వుండేదని, ఇప్పుడు 50 శాతం రాయితీతో రూ. వెయ్యి మాత్రమేఅని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీరు చలపతి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశం నేటి నుండి జూన్ 30వ తేదీ వరకు మాత్రమే వుంటుందని తెలిపారు.

గూగుల్‌లో ఏపీఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసిన వెంటనే వాలంటరీ అడిషనల్ లోడ్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి అదనపు లోడ్‌ను చెల్లించవచ్చు.

గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి యాభై శాతం రాయితీ ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ వారు తెలిపారు. మార్చి 1 నుండి జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏపీ ఎస్‌పిడిసి డీసీఎల్ వెబ్ సైట్‌లో గాని లేదా విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులు కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు.

ఒక కిలో వాట్‌కు డెవలప్‌మెంటు ఛార్జీలు 2 వేల రూపాయలు చెల్లించాలని, ఈ స్కీం కింద వెయ్యి రూపాయలు కడితే కడితే సరిపోతుందని తెలిపారు. సెక్యూరిటీ డిపాజిట్‌లో మార్పు ఉండదని తెలిపారు. కిలోవాటుకు 200 రూపాయలు చెల్లించాలని సూచించారు.

అదనపులోడ్ అంటే!

గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే దీపాలు, గృహోపకరణాల వినియోగాన్ని అంచనా వేసి లోడులు కిలోవాట్ లలో లెక్కిస్తారు. ఆ మేరకు డెవలప్‌మెంటు ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు 1 కిలో వాట్ లోడ్ తో కనెక్షన్ తీసుకుంటే డెవలప్‌మెంటు ఛార్జీలు రెండు వేలు సెక్యూరిటీ డిపాజిట్ రూ. 200 చెల్లించాల్సి వుంటుందని తెలిపారు. అదే రెండు కిలో వాట్‌లకు డెవలప్‌మెంటు ఛార్జెస్ రూ.4వేలు కట్టాల్సి వుంటుందన్నారు. ప్రస్తుతం పెరిగిన వినియోగాన్ని దృష్టిలో వుంచుకుని గ్రామ, మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలోవాట్లు, నగరంలో మూడు కిలోవాట్లు దరఖాస్తు చేసేలా ముందుగానే సంబంధిత ఏఈలు, లైన్ మ్యాన్లు సూచిస్తారు. ఈ లెక్క ప్రకారం ఆ ప్రాంతంలో విద్యుత్ పరివర్తకాలు ఏర్పాటు చేస్తారు.. ఎక్కువ వినియోగం ఉన్నవారు సైతం తక్కువకు అనుమతి తీసుకోవడంతో ఆయా పరివర్తకాలపై లోడు పెరిగి తరచూ ట్రిప్ కావడం, లో వోల్టేజ్ సమస్యలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ ఛార్జీలు ఒక కిలో వాట్‌కు రూ.వెయ్యి కడితే సరిపోతుంది. ఈ సౌకర్యాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

పాత కనెక్షన్లకు ఎంతో ఉపయోగం

కొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసుకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడుతో సమస్య నెలకొంటుంది. తనిఖీల సమయంలో అధికలోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమ బద్ధీకరించుకునేలా డెవలప్‌మెంటు ఛార్జీలలో50 శాతం రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుందని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, గూడూరు లో
I.P. No.11/2024
Neerupaka Prabhakar ...Petitioner
Vs.
1. Pulluru Aruna
2. Sanchi Veeravathi
3. Mediboyina Kavitha ...Respondents
To.
1. Pulluru Aruna, S/o. Srinivasulu, D.No.3-2-337, Rajagopalapuram, Naidupet Town and Mandal, Tirupati District (Old SPSR Nellore District).
2. Sanchi Veeravathi, W/o. Sanchi Harinadh, Perikilampati Knadriga, Annamedu Post, Naidupet Mandal, Tirupati District.
3. Mediboyina Kavitha, W/o. Madhu, Dirasamala Village and Post, Pellakuru Mandal, Tirupati District. ...Respondents
ఆక్షేపణ నోటీసు
పిటిషనర్ పై నెంబర్ I.P ని రెస్పాండేంట్స్ మీద పై కోర్టుల I.P గా వేసియున్నారు కావున పై రెస్పాండెంట్స్ కు గాని మరి యితరులకు ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తే 07-03-2025 న ఉ.10.30 గంటలకు పై కోర్టులో మీరుగాని, మీతరుపున లాయరు గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపకోవలసినది. లేని యడల మీ పరోక్షముగా తీర్మానించబడును.
ఇట్లు
యం.సోమశేఖర్, B.Sc., B.L., అడ్వకేట్, నాయుడుపేట.

శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, గూడూరు లో
I.P. No.30/2023
Aruru Hymavathi. ...Petitioner
Vs.
1. Aruru Venkateswarlu.
2. Smt. Punati Santhi.
3. Solleti Tirupati Rao. ...Respondents
To.
1. Aruru Venkateswarlu, S/o. Siddaiah, Jeelapaturu Village and Post, Pellakuru Mandal, Tirupati District(Old SPSR Nellore District). Cell No.9849346495.
2. Smt. Punati Santhi, W/o. Tirumala Naidu, Flat No.306, Sai Balaji Enclave, Sri Kalahasti By-pass Road, Naidupet Municipality, Tirupati District.
3. Solleti Tirupati Rao, S/o. late Pullaiah, D.No.3-2-99, Rajagopalapuram, Naidupet Town and Mandal, Tirupati District. ...Respondents
ఆక్షేపణ నోటీసు
పిటిషనర్ పై నెంబర్ I.P ని రెస్పాండేంట్స్ మీద పై కోర్టులో క్రెడిటార్స్ I.P గా వేసియున్నారు కావున పై రెస్పాండెంట్స్ కు గాని మరి యితరులకు ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తే 07-03-2025 న ఉ.10.30 గంటలకు పై కోర్టులో మీరుగాని, మీతరుపున లాయరు గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపకోవలసినది. లేని యడల మీ పరోక్షముగా తీర్మానించబడును.
ఇట్లు
యం.సోమశేఖర్, B.Sc., B.L., అడ్వకేట్, నాయుడుపేట.

Before The District Consumer Disputes Redressal Commission : Nellore
C.C.No. 111 / 2024
Surapaneni Srinivasulu - Complainant
Vs
1. **MDH Wheel Private India Ltd.,** Renault Car Show Room, NH-16, Sy.No.83, Opp.Jain Temple, Kakutur Village, Venkatachalam Mandal, SPSR Nellore District. Rep.by its Branch Manager, and 6 others - Opposite Parties
Notice
To,
Opp-3. MDH Renault, (MDH Wheels Pvt. Ltd.,) Renault Car Show Room, # 19-3-5/1, Renigunta Road, Tirupati - 517501, Rep. by its Branch Manager.
పై నెంబరున కంప్లయినెంట్ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో మీపై కంప్లయింట్ దాఖలు చేసియున్నారు. సదరు కంప్లయింట్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే25-03-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.హరిబాబు, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పి.హరిప్రసాద్, ఎం.ఎ., ఎల్.ఎల్.బి., & PGCCL.,
కంప్లయినెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

IN THE COURT OF THE IInd ADDL JUNIOR CIVIL JUDGE::TIRUPATI
IN
O.S.No.1141 / 2023
Smt B. Subbakantha ...Plaintiff
Versus
Sri J.Madhusudhan Reddy ...Defendant
Suit Summons to the Defendant
J. Madhusudhan Reddy, S/o. J. Sahadeva Reddy, D.No. 22-1-46/A, Subhash Nagar, Korlagunta, Tirupati.
D.No. 22-9-6/3, SBI Road, Vijaya Krishna College Road, Padmavathi Nagar, Tirupati.
Where as the plaintiff filed a suit against you and case is posted to 13.03.2025 for your appearance you shall appear on 13.03.2025 at 10:30 am by in person or by advocate, if you failed to do so the case will be decided in your absence.
Y. VENKATA REDDY
Advocate, TIRUPATI

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION):: SRIKALAHASTI
O.S.NO. 121 OF 2024
Between:-
Chatla Nagaiah ... Plaintiff
And :-
Chatla Aruna Kumari ... Defendant
SUMMON TO DEFENDANT
To
CHATLA ARUNA KUMARI,
D/o.Chatla Nagaiah Hindu, aged about 28 years, residing at D.No.4-27, Madibaka H/Wada, Madibaka Post Yerpedu Mandal, Tirupati District
Sir,
Please take notice that the above suit filed by plaintiff against you for cancel the Registered Settlement deed Dt: 10-03-2021 executed by the plaintiff in your favour and for costs of the suit stands posted on **24-03-2025** for your appearance. If you do not appear on the above date at **10.30 A.M**. either in person or through an advocate, the matter will be decided exparte.
Sd/- P.BRAMHAIAH
Advocate for the Plaintiff.
Chittoor. 03-03-2025.

In the Court of the Addl. Senior Civil Judge: Tirupati
E.A.No. 236/2024,
O.E.P. No. / 2024
O.S.No.168/1984
M.Venkatamuni Reddy (died) & Others ...D.Hrs
Vs.
V.Venkatamuni Chetty (died) & Others ..J.Drs
NOTICE TO The J.Dr. No.2
Jdr.2) V.Munaswamy S/o Late Venkatamuni Chetty, D.No.2-1-83, Kola Street, Tirupati
పై కనపరచిన L.R. పిటిషన్‌లో 2వ J.Dr కు నోటీసు నిమమిత్తం తేది. **28.03.2025**న ఉదయం 10.30 గంటలకు పై కనిన 2వ J.Dr రు పై కనిన కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టువారు వాయిదా వేసియున్నారు. రాని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: **28.03.2025**
పి.ప్రభాకర నాయుడు
అడ్వకేట్, తిరుపతి

In the Court of the Principle Senior Civil Judge : Tirupathi
E.A.No. 283/2024,
E.A.No. 97/2022, O.E.P. No. / 2023
Gaddam Srinivasa Rao (died) & others ...Proposed Petitioners/Decree Holders
Vs.
Kamati Muni Ratnam @ Muni Rathnam Yadav (died) & others .Respondents/Judgment Debtors
NOTICE TO RESPONDNETS/JUDGMENT DEBTORS No.3, 4, 5 & 7
Jdr. No.3) O.Munilakshmi d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.4) K.Devi d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.5) M.Yasodha d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.7) Lavanya d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.3,4,5 & 7 R/o Naravaripalli Village, Chandragiri Mandal, Tirupati District
పై కనపరచిన E.A.No.97/2022 నందు దాఖలు చేసిన E.A.No.283/2024 పిటీషన్ నందు సదరు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు తేది: **25-03-2025** కు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయము 10.30 గంటలకు నేరులో గాని లేక వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై E.A.No.283/2024 నందు మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలసినది, లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును .
వాయిదా తేది: **25-03-2025**
S.A.K.JAKIR HUSSAIN
ADVOCATE: RENIGUNTA, Cell: 9573306049

In the Court of the Principle Senior Civil Judge : Tirupathi
E.A.No. 282/2024,
E.A.No. 97/2022, O.E.P. No. / 2023
Gaddam Srinivasa Rao (died) & others ...Proposed Petitioners/Decree Holders
Vs.
Kamati Muni Ratnam @ Muni Rathnam Yadav (died) & others .Respondents/Judgment Debtors
NOTICE TO RESPONDNETS/JUDGMENT DEBTORS No.3, 4, 5 & 7
Jdr. No.3) O.Munilakshmi d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.4) K.Devi d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.5) M.Yasodha d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.7) Lavanya d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.3,4,5 & 7 R/o Naravaripalli Village, Chandragiri Mandal, Tirupati District
పై కనపరచిన E.A.No.97/2022 నందు దాఖలు చేసిన E.A.No.282/2024 పిటీషన్ నందు సదరు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు తేది: **25-03-2025** కు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయము 10.30 గంటలకు నేరులో గాని లేక వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై E.A.No.282/2024 నందు మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలసినది, లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును .
వాయిదా తేది: **25-03-2025**
S.A.K.JAKIR HUSSAIN
ADVOCATE: RENIGUNTA, Cell: 9573306049

In the Court of the Principle Senior Civil Judge : Tirupathi
E.A.No. 284/2024,
E.A.No. 97/2022, O.E.P. No. / 2023
Gaddam Srinivasa Rao (died) & others ...Proposed Petitioners/Decree Holders
Vs.
Kamati Muni Ratnam @ Muni Rathnam Yadav (died) & others .Respondents/Judgment Debtors
NOTICE TO RESPONDNETS/JUDGMENT DEBTORS No.3, 4, 5 & 7
Jdr. No.3) O.Munilakshmi d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.4) K.Devi d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.5) M.Yasodha d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.7) Lavanya d/o late Kamati Muni Rathnam @ Muni Rathnam Yadav
Jdr. No.3,4,5 & 7 R/o Naravaripalli Village, Chandragiri Mandal, Tirupati District
పై కనపరచిన E.A.No.97/2022 నందు దాఖలు చేసిన E.A.No.284/2024 పిటీషన్ నందు సదరు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు తేది: **25-03-2025** కు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయము 10.30 గంటలకు నేరులో గాని లేక వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై E.A.No.284/2024 నందు మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలసినది, లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును .
వాయిదా తేది: **25-03-2025**
S.A.K.JAKIR HUSSAIN
ADVOCATE: RENIGUNTA, Cell: 9573306049

In the Court of the Addl. Senior Civil Judge: Tirupati
E.A.No. 237/2024,
O.E.P. No. / 2024
O.S.No.168/1984
M.Venkatamuni Reddy (died) & Others ...D.Hrs
Vs.
V.Venkatamuni Chetty (died) & Others ..J.Drs
NOTICE TO The J.Dr. No.2
Jdr.2) V.Munaswamy S/o Late Venkatamuni Chetty, D.No.2-1-83, Kola Street, Tirupati
పై కనపరచిన L.R. పిటిషన్‌లో 2వ J.Dr కు నోటీసు నిమమిత్తం తేది. **28.03.2025**న ఉదయం 10.30 గంటలకు పై కనిన 2వ J.Dr రు పై కనిన కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టువారు వాయిదా వేసియున్నారు. రాని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: **28.03.2025**
పి.ప్రభాకర నాయుడు
అడ్వకేట్, తిరుపతి

సంస్కృత వర్సిటీలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శక్తి విశిష్టాద్వైతంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు మంగళవారం చెలికాని అన్నారావు సభా మందిరంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాశీపీఠం శ్రీమద్ కాశీ జ్ఞానసింహాసనాధీశులు 1008వ జగద్గురు డా.మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య మహాస్వాములు, విశిష్టాతిథిగా సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం భూతపూర్వ కులపతి, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం దర్శన సంకాయ అధ్యక్షులు ప్రొ.రాజారాం శుక్ల హాజరయ్యారు. డా.మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య మాట్లాడుతూ శక్తివిశిష్టాద్వైతం కేంద్రాన్ని విశ్వవిద్యాలయంలో ప్రారంభించడం అత్యంత ఆనందదాయకమని హర్షాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శక్తివిశిష్టాద్వైతంలో విద్యార్థులను శాస్త్రాధ్యయనం చెయ్యడానికి ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత శాస్త్రాధ్యయనానికి మూలకేంద్రమని, ప్రతి ఒక్కరూ సంస్కృత పరిరక్షణకు, భారతీయ సంస్కృతి సంవర్ధనానికి విశేషకృషి చెయ్యాలని వివరించారు. ఆధునిక యవత ద్వారానే భారతీయ సనాతన ధర్మస్య పరిరక్షణం జరుగుతుందని విశ్లేషించారు. విశిష్టాతిథి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం దర్శన సంకాయ ప్రముఖులు ప్రొ.రాజారాం శుక్లా మాట్లాడుతూ పరోపకారమే లోకశ్రేయస్సు అని వివరించారు. దుఃఖంనిమగ్నమైన జగత్తునుండి ప్రతి ఒక్కరూ ముక్తి మార్గాన్ని సాధించాలనే ఉద్దేశంతోనే అనేక శాస్త్రాలను భారతీయ ఋషిపరంపర ద్వారా లభించిందని విశ్లేషించడం జరిగినది. ఇందులో ప్రత్యేకించి దర్శనశాస్త్రం లోకబంధాల నుండి ముక్తి మార్గాన్నిభోధిస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కెవి.నారాయణరావు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతి విద్యాపీఠంలో సాధుపుంగవులు ఆగమనంతో ఎంతో పవిత్రమైనదని, ఇటువంటి గోష్టల ద్వారా సమాజానికి సత్సందేశాన్ని అందించవచ్చని వివరించారు. చక్కటి సదస్సు నిర్వహించిన ప్రొ.గణపతి భట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొ.కె.గణపతి భట్, సంయోజకులు అద్వైతవేదాంత విభాగాచార్యులు ప్రొ.సతీష కె.యస్, డా.శివరామదాయగుడే, డా.మనోజషిండే, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరశురామేశ్వర సన్నిధిలో యుబిఐ ఎండి

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి దర్శనార్థం ఏ ముని మేకల (ఎండిఅండ్ సీఈఓ) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విచ్చేశారు. వారికి ఆలయ మాజీ ఛైర్మన్ బత్తలగిరి నాయుడు, కార్య నిర్వహణ అధికారి కే రామచంద్రారెడ్డి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి విశిష్టతను తెలిపి తీర్థ ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాపానాయుడు పేట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు, యూనియన్ బ్యాంకు శ్రీకాళహస్తి బ్రాంచ్ మేనేజర్, జిఎం పాల్గొన్నారు.

తిరుపతిలో ఎండిఎఫ్ ఉత్పత్తి శ్రేణి ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఎండిఎఫ్ సంస్థ అతిపెద్ద వుడ్ ప్యానెల్ తయారీదారు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వద్ద అత్యాధునిక తయారీ కేంద్రంలో కొత్త ఉత్పత్తి శ్రేణిని ప్రారంభించిందని గ్రీన్ ప్యానెల్ విభాగ హెడ్ శోభన్ మిట్టల్ తెలిపారు. తిరుపతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యూహాత్మక విస్తరణ పరిశ్రమలో గ్రీన్‌ప్యానెల్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, తద్వారా కంపెనీ మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. కొత్త శ్రేణిని చేర్చడంతో గ్రీన్‌ప్యానెల్ వార్షిక ఎండిఎఫ్ తయారీ సామర్థ్యం 660,000 సీబీఎం నుండి 891,000 సిఎంబికి పెరిగిందన్నారు. ఈ కొత్త ఎండిఎఫ్ లైన్ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ డిమాండ్లను తీర్చడానికి, అపరిమిత అవకాశాలను అందిస్తుందని చెప్పారు. తిరుపతిలో తమ ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మృత్యుపాశంగా మారుతున్న లాటరీ

ప్రజాశక్తి - ఓజిలి : నాయుడుపేటలో జరుగుతున్న సింగిల్ నెంబర్ లాటరీ ఉచ్చులో చిక్కుకుని చాలామంది మానసిక ఒత్తుళ్లకు గురవుతున్నారు. ఇదే కోణంలో విద్య శాఖలో పనిచేస్తున్న లైన్మెన్ మురళీకృష్ణ మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. నాయుడుపేట పట్టణంలో పలు ప్రాంతాల్లో కొంతమంది సింగిల్ నంబర్ లాటరీ విధానం నిర్వహిస్తున్నారు. వీరికి కొంతమంది చోటా నాయకులు అండదండలు అందిస్తున్నారు.ఈ లాటరీ విధాలపై గతంలో వివిధ పత్రికల్లో వార్త కథనాలు ప్రచురితం అయ్యాయి. వార్త కథనాలు వచ్చినప్పుడు మాత్రమే పోలీస్ శాఖ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటుండడంతో కొంతమంది ఈ వ్యసనానికి బానిసలై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా పోలీస్ శాఖ అధికారులు చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా సింగల్ నంబర్ లాటరీల నిర్వాహకులపై చర్యలు తీసుకొని జూదాలను అరికట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

అన్నదానం

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్ : ఏర్పేడు మండలంలో ఆమందూర్ పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నవరం ప్రభాకర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ గుణయాదవ్, రాచేటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 300 మందికి మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, యువత, గ్రామస్తులు పా ల్గొన్నారు.

స్టైఫండ్ పెంచేవరకు సమ్మె ఆగదు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్ : వెటర్నరీ విద్యార్థుల స్టైఫండ్ పెంపును డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న నిరవధిక సమ్మె నేటితో 30వ రోజుకు, రిలే నిరాహార దీక్ష 26వ రోజుకు చేరుకుంది. కానీ ఇప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదని, ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం విద్యార్థులపై ఒత్తిడి తేవడానికి హాస్టళ్లను ఖాళీ చేయించాలని, మెస్ సేవలను నిలిపివేస్తున్నట్లు నోటీసు జారీ చేసింది. విద్యార్థులను నిస్సహాయ స్థితిలోకి నెట్టే ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నారని, ఏం చేశారు. కానీ విద్యార్థుల హాస్టళ్లు మూసివేసినా, మెస్ నిలిపివేసినా వెటర్నరీ విద్యార్థుల పోరాటం ఆగదని హెచ్చరించారు. నిరసనలో భాగంగా విద్యార్థులు వినూత్న ప్రదర్శన చేశారు. అందులో భాగంగా న్యాయ దేవత ముందు తీర్పు సిద్ధంగా ఉంది కానీ ఒక వైపున విద్యార్థుల కష్టం, వారి పోరాటం, వెటర్నరీ ప్రొఫెషన్ ప్రాముఖ్యత బరువైన బ్లాకులుగా తులాభారంలో నిలిచాయి. మరో వైపు, వారి అద్భుతమైన కృషికి ప్రతిఫలంగా ఇచ్చే తక్కువ మొత్తంలోని స్టైఫండ్ చిన్నపాటి పెట్టెలో ఉంచబడింది. తులాభారం సమతుల్యం కాదు విద్యార్థుల కష్టాల బరువు భారీగా ఉంది, మరి న్యాయం ఎటువైపుకి ఒరగాలని ప్రశ్నించారు. యూనివర్సిటీ మూగబోయిందని, ప్రభుత్వానికి కళ్లెప్పుడో మూసుకు పోయాయని, విద్యార్థులు అణిచివేయబడ్డారని, వాళ్ల చేతులకు న్యాయం అనే పదమే సంకెళ్లుగా మారిందని ప్రదర్శనలో తెలిపారు. అవాంఛిత పరిస్థితుల్లో చిక్కుకున్న ఈ విద్యార్థులు, తమ హక్కుల కోసం ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నారని, ఎదుటే ఉన్న ఈ అర్హతల్ని గుర్తించకుండా ప్రభుత్వం, యూనివర్సిటీ చూస్తూనే ఉండిపోతోందని తెలిపారు. సమానత్వం, గౌరవం, న్యాయం లభించే వరకు ఈ నిరసన కొనసాగుతుందని హెచ్చరించారు. విద్యార్థులు త్వరలో సమ్మెను మరింత ఉధృతం చేయనున్నట్లు ప్రకటించారు.

నాటు సారా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: శ్రీకాళహస్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది ఏర్పేడు మండలం బత్తినయ్య ఎస్టి కాలనీలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామంలో అక్రమ నాటుసారాయి తయారీ విధానం, నాటుసారా తాగుడును పూర్తిగా నిర్మూలించేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామంలో గ్రామాధికారులు, ఎక్సైజ్ అధికారులు గ్రామస్తు లకు ఎలాంటి అక్రమ నాటు సారా గురించి, వాటి దుష్ప్రభావాల గురించి తెలిపి తయారీదారులను, తాగేవారిని పూర్తిగా మాన్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

ఇష్టపడే చదివితే ఉత్తమ ఫలితాలు

- డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వై కోటేశ్వర బాబు అన్నారు. ఏర్పేడు మండలంలోని బండారుపల్లి, మునగల పాలెం, ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే 83 మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల ద్వారానే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి, విద్యార్థిని రానున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావా లన్నారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల్ కుమార్, మునగల పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వేలు, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్ : విద్యార్థులకు స్పోర్ట్స్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని, వీటిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని కోచ్ ఎస్‌కె అబ్దుల్ జలీల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్యారమ్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ రెఫరీ పానెల్ కోచ్ ఎస్‌కె అబ్దుల్ జలీల్, డాక్టర్ సాజిద ఆహ్వానం మేరకు మంగళవారం ఉదయం మల్టీ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా), ఆర్కే గ్రూప్ అఫ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ తరపున కలిశారు. ఈ సందర్భంగా 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్ 2024 -25 గురించి పిల్లల్ని ఉద్దేశించి జలీల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భవిష్యత్తు ప్రణాళికలు, స్పోర్ట్స్‌లో పిల్లలకు వున్న అవకాశాల గురించి తెలిపారు. ఆర్కే గ్రూప్ అఫ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, అనగని రెడ్డప్ప, రవిచంద్ర బాబు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్ టీమ్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని అక్కుర్తి సచివాలయాన్ని వైద్య ఆరోగ్యశాఖ ట్రాస్క్ ఫోర్స్ టీం మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసింది. అక్కడ గర్భిణులకు అందుతున్న వైద్యంపై ఆరా తీసింది. గర్భవతులకు సకాలంలో వైద్య పరీక్షలు, పౌష్టికాహారం, మందులు అందుతున్నాయా? లేదా పరిశీలించింది. అనంతరం రికార్డులు పరిశీలించింది. గర్భవతుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యులు శ్రీనివాసులు, నాగేంద్ర, ప్రకాష్, సుధీర్, రంజిత, సీహెచ్వో జ్యోతి, పీహెచ్ఎన్ అమ్మణ్ణి పాల్గొన్నారు.